నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శుక్రవారం 5 జనవరి 2024
FRIDAY, JANUARY 5, 2024

HYDERABAD

పేజీలు : 8
PAGES




**టీఎన్జీవో స్పోర్ట్స్ మీట్**

టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యెట్టం సదానంద్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి సరదాగా క్రికెట్ ఆడుతున్న రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ తదితరులు

8






# అవిశ్వాస ఘంటికలు!

బడంగ్‌పేట కార్పొరేషన్‌లో వేడెక్కుతున్న రాజకీయం

మేయర్‌పై బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ కార్పొరేటర్ల గుర్రు

ఇబ్రహీంపట్నం, పెద్ద అంబర్‌పేట మున్సిపల్ చైర్మన్లపైనా అవిశ్వాసానికి రంగం సిద్ధం

5

**నగర శివారులోని** కీలకమైన మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో అవిశ్వాస ఘంటికలు మోగుతున్నాయి. మున్సిపల్ చట్టం ప్రకారం నాలుగు సంవత్సరాలు పూర్తయిన తర్వాతనే మేయర్‌పై అవిశ్వాసానికి అవకాశం ఉండటంతో పలు చోట్ల కౌన్సిలర్లు ప్రస్తుత మేయర్లపై తిరుగుబావుటా ఎగురవేసేందుకు సిద్ధమవుతున్నారు. దాదాపు అన్ని స్థానిక సంస్థల్లో ఈ నెలాఖరుకు నాలుగు సంవత్సరాలు పూర్తి కానుండటంతో అవిశ్వాసానికి పావులు కదులుతున్నాయి. ఇందులో భాగంగా శివారులోని కీలకమైన బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రస్తుత మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డిపై సొంత పార్టీతో పాటు ఇతర పార్టీల కౌన్సిలర్లు కూడా గుర్రుగా ఉన్నారు. అంతర్గతంగా చోటుచేసుకుంటున్న పరిణామాల దరిమిలా త్వరలోనే అవిశ్వాస తీర్మానం తెరపైకి వచ్చే అవకాశముంది. దీంతో పాటు ఇబ్రహీంపట్నం, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీల్లోనూ ప్రస్తుత చైర్‌పర్సన్లపై అవిశ్వాసానికి కౌన్సిలర్లు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

**- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 4 (నమస్తే తెలంగాణ)**

## నేడు జాబ్ మేళా

రెండు కంపెనీలు..

100 ఉద్యోగాలు

జిల్లా ఉపాధి శాఖ అధికారి మైత్రిప్రియ

సిటీబ్యూరో, జనవరి 4 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఆ శాఖ అధికారి మైత్రిప్రియ తెలిపారు. నగరానికి చెందిన రెండు కంపెనీలలో మొత్తం వంద ఉద్యోగాలు ఉన్నాయని, ఐటీఐ (ఎలక్ట్రికల్, మెకానికల్), డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు మల్లేపల్లిలోని జిల్లా ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆమె తెలిపారు.

## ప్రజాపాలనకు రేపే ఆఖరు

ఇప్పటి వరకు 19,03,462 దరఖాస్తులు

గురువారం ఒక్కరోజే 2,55,114 అప్లికేషన్ల స్వీకరణ

5



## వెల్ కమ్ టు జీహెచ్ఎంసీ

జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించి గురువారం కమిషనర్ రొనాల్డ్ రాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అభిలాష అభినవ్

**- సిటీబ్యూరో, జనవరి 4 (నమస్తే తెలంగాణ)**

## నేరస్తులు ప్రవర్తన మార్చుకోవాలి

నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సిటీ కమిషనరేట్‌లో కోర్టు నిర్వహణ

2

# మళ్లీ ప్రజావాణి

ఎట్టకేలకు జీహెచ్ఎంసీలో ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

8 నుంచి సర్కిల్, జోనల్ కార్యాలయాల్లో అమలు

22 నుంచి ప్రధాన కార్యాలయంలో ప్రారంభం

అర్జీలు తీసుకునేందుకు అధికారుల ఏర్పాట్లు

సిటీబ్యూరో, జనవరి 4 (నమస్తే తెలంగాణ) : అనేక సమస్యలకు పరిష్కార వేదికగా నిలిచే ప్రజావాణి కార్యక్రమాన్ని ఎట్టకేలకు అమలు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ నిర్ణయించారు. ప్రతి సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లోనూ నిర్వహించాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ నెల 8 నుంచి తొలుత 30 సర్కిళ్లతో పాటు ఆరు జోనల్ కార్యాలయాల్లో ప్రజావాణి అమలు చేయనున్నారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రొనాల్డ్ రాస్ వేర్వేరు చోట్ల ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలోనే సంక్రాంతి తర్వాత 22వ తేదీ నుంచి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనూ ప్రజావాణి నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా 2020 సంవత్సరం కరోనా సమయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశారు. వార్డు కార్యాలయాలు, కాల్‌సెంటర్ 040-2111 1111ల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తున్నారు. అయితే ప్రభుత్వ సెలవు రోజున ప్రజావాణి ఉండదని అధికారులు పేర్కొన్నారు.




### ఉదయం 10.30 నుంచి మ.1 గంట వరకు

ఈ నెల 8వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం జోన్, సర్కిల్ కార్యాలయాల్లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రధాన కార్యాలయంలో 22వ తేదీ నుంచి ప్రజావాణి నిర్వహిస్తామని, ప్రధాన కార్యాలయానికి రాలేని వారి కోసం ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు ఫోన్ ఇన్ ప్రోగ్రాం ఉంటుందని అన్నారు. దాని కోసం ఫోన్ నంబర్‌ను త్వరలోనే తెలియజేస్తామని చెప్పారు. తదనంతరం ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రొనాల్డ్ రాస్ తెలిపారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రొనాల్డ్ రాస్ సూచించారు.